06ATP27_06ATP27.qxd 08-02-2025 PM 10:43 Page 1



## నేటి నుండి శ్రీ భూతరాయ స్వామి 26వ వార్షికోత్సవ వేడుకలు

**అమరాపురం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



భూతప్ప స్వామి

మండల పరిధిలోని వలస గ్రామం నందు నేటి నుండి 12వ తేదీ వరకు శ్రీ భూతరాయస్వామి 26వ వార్షికోత్సవ వేడుకలు మరియు శ్రీకరియమ్మ దేవి,గౌరచంద్రమారమ్మదేవి పూజా కార్యక్రమాలను భక్తాదులు మరియు వలస గ్రామస్తుల సహకారంతో ఏర్పాట్లు చేసినట్లు పూజారి సన్నబాలప్ప తెలిపారు. 9న మూగదాళ బెట్టనుండికరియమ్మ దేవి మరియు సికె పుర గ్రామం నుండి గౌరచంద్ర మారమ్మ దేవతలను వలస గ్రామానికి ఊరేగింపు ,10న దేవతమూర్తుల జలదిపూజ ఉత్సవాలు, 11న హారతి ఉత్సవాలు,12న దేవతమూర్తుల ఊరేగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దేవాలయ పూజారి తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి,కెంచమాంబ దేవాలయాలకు హారతి ఉత్సవాలు

**అమరాపురం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



హారతి ఉత్సవాల దృశ్యం

మండల పరిధిలో గౌడనకుంట గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్యదైవం శ్రీ కెంచమాంబదేవి పెద్ద జాత్ర ఉత్సవాలలో భాగంగా శనివారం గ్రామంలోని ప్రధాన దేవాలయాలకు హారతి ఉత్సవాలను నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు అభిషేకం మరియు విశేష పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పురోహితులు మంగళహారతి విశేష పూజలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంచమాంబ దేవి దేవస్థాన సేవా సమితి అధ్యక్షులు అమరాపురం లింగరాజు, ఉపాధ్యక్షులు మద్దనకుంట జె. మంజునాథ్, కార్యదర్శి తమ్మడేపల్లి ఈర సంయుక్త కార్యదర్శి గౌడనకుంట నారాయణరెడ్డి, ట్రెజరర్ గౌడనకుంట లింగన్న, మరియు దేవాలయ సభ్యులు ఈశ్వరప్ప, నింగణ్ణ, సిద్దప్ప, ఈరలింగప్ప, శివానందప్ప, దేవరాజు, అమరాపురం గోపినాథ్,అమరాపురం యంజారప్ప, అమరాపురం రఘు, ఈరలింగ ప్పతదితరులు పాల్గొన్నారు.

## గొర్రెపిల్లల గుడిసెకు గుర్తు తెలియని వ్యక్తుల నిప్పు

**- ఆరు గొర్రెపిల్లలు బుగ్గిపాలు..20 గొర్రెలలకు గాయాలు**

**రామగిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



కాలిబూడిదైన గొర్రె పిల్లలు

మండలంలోని గరిమేకల పల్లి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు శనివారం గొర్రెపిల్లల గుడిసెకు నిప్పు పెట్టారు. గరిమేకల పల్లి గ్రామానికి చెందిన జనార్ధనకు చెందిన గొర్రె పిల్లలు గ్రామసమీపంలో గుడిసెలోవేసి గొర్రెలను మేపుకుతీసుకెళ్లారు. ఆ సమయం లో ఎవరోనిప్పు అంటించడంతో ఆరు గొర్రె పిల్లలు బుగ్గిపాలు కాగా దాదాపు 20కిపైగా బుగ్గిపాలయ్యాయి. ఎవరో ఉద్దేశ పూర్వకంగానే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని బాధజతులు వాపోయారు. ఈ విషయంపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు గ్రామంలో ఎప్పుడు చోటు చేసుకోలేదని ఈ సంఘటనపై పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## తిరుమలకు పాదయాత్రతో తరలివెళ్లిన పేరూరు భక్తులు

**రామగిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



తిరుమలకు పాదయాత్రతో బయల్దేరిన భక్తులు

మండలంలోని పేరూరు గ్రామానికి చెందిన పలువురు భక్తులు తిరుమలకు పాదయాత్రగా శనివారం బయల్దేరి వెళ్లారు. పేరూరు గ్రామానికి చెందిన మోహన్‌స్వామి ఆధ్వర్యంలో దాదాపు 30 మంది భక్తులు పాదయాత్ర ద్వారా తిరుమలకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సాగనంపారు. భక్తులు హుండీలో డబ్బులు వేసుకుంటూ వారికి తోడుగా గ్రామ శివారు వరకు వెళ్లారు. భక్తులకు ఉదయం అల్పాహారం గ్రామస్తులు అందజేశారు. మొదటి రోజు రొద్దం మండలం రాగిమేకలపల్లి గ్రామసమీపానికి చేరుకొని తిరిగి రేపటి నుంచి పాదయాత్రతో బయలు దేరుతామని మోహన్‌స్వామి తెలిపారు. ప్రతి ఏడాది కూడా పేరూరు నుంచి సమీప రగామాల భక్తులు కలిసి పాదయాత్ర ద్వారా వెళ్తున్నారు.

## ఢిల్లీలో బిజెపి ఘన విజయం...!

**ధర్మవరంలో సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు...!**

**ధర్మవరం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



స్వీట్లు పంచుతున్న బిజెపి నాయకులు

ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడంతో, స్థానిక బీజేపీ నాయకులు మరియు మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యక్తిగత కార్యదర్శి హరీష్ బాబు సంతోషంగా స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, "ఢిల్లీలో 27 సంవత్సరాల తర్వాత బీజేపీ విజయం సాధించింది. ఇది ప్రజల ఆశీర్వాదంతో సాధ్యమైంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో, నేడు ఢిల్లీలో కాషాయ జెండా ఎగురవేశాం. కాలుష్యంతో నిండిపోయిన ఢిల్లీ యొక్క మహా నగరానికి ఈరోజు కాలుష్యం నుండి విముక్తి కలిగేలాగా ఢిల్లీ ప్రజలు ఇచ్చినటువంటి తీర్పుని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తోందన్నారు. ఈ విజయం, ప్రతి ఒక్క భారతీయుడికీ గర్వించదగిన విషయంగా నిలిచింది" అని తెలిపారు.ఈ విజయం భారతదేశంలో రాజకీయ దృక్పథాన్ని మరింత పటిష్టం చేసి, దేశ ప్రజల సంక్షేమం కోసం బీజేపీ నిరంతరంగా పనిచేస్తుందని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, జింక రామాంజనేయులు, సాకే ఓబులేసు, కృష్ణాపురం జమీర్, బోయ పెద్ద లింగమయ్య, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను డంప్ చేయడంతో.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**అగళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

ప్రభుత్వం పేదలు ఇళ్లు, మరుగుదొడ్లు, ఇతర పనులు చేసుకోవడానికి ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెడితే దీనిని ఆసరాగా చేసుకుని కొందరు స్వార్థ పరులు సువర్ణముఖిలోని ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించి డంపులు చేసుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. అవసరం మేరకు ఇసుకను తీసుకెళ్లాలని, ఇతర చోటుకు తీసుకెళ్లి పోగు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సువర్ణముఖి నది సుదీర్ఘంగా దాదాపు 7 కిలోమీటర్ల విస్తీర్ణం వరకు విస్తరించి ఉంది. ఉచిత ఇసుక అయినా మైన్స్ అండ్ జియాలజీ వారి ఆదేశాల మేరకు ఎంత మేరకు ఇసుకను తోడాలి అంతేకాని ఇబ్బడి మబ్బడిగా ఎక్కడ పడితే అక్కడ లోతుగా ఇసుకను తవ్వడం మూలంగా భూగర్భ జలాలు అడుగంటుతాయి. గత 30 ఏళ్ల క్రితం ఇసుకను యదేచ్ఛగా తోడటంతో వేలాది బోర్లు, వేలాది వక్క, కొబ్బరి చెట్లు ఎండిపోయాయి. 30 ఏళ్ల తర్వాత అగళి చెరువు, గత రెండేళ్ల క్రితం నిండింది. వర్షం వస్తే ఎగువ ప్రాంతం నుంచి ఇసుక సంవృద్ధిగా వస్తుంది. గత రెండేళ్లు బాగావర్షాలు కురవడంతో ఇసుక ఎగువ ప్రాంతం నుంచి సువర్ణ ముఖి నదికి చేరింది. పద్ధతి ప్రకారం అవసరమైన మేరకు ఇసుకను తీసుకెళ్లాలి కానీ ఇబ్బడి మబ్బడిగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను యదేచ్ఛగా తోలడం మూలంగా మరొక్కసారి భూ గర్భ జలాలు అడుగంటి ఉన్న బోర్లు, పండ్ల తోటలు, వక్క తోటలు, కొబ్బరి ఇలాంటి తోటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, కావున అధికారులు ఆ దిశగా దృష్టి సారించి ఇసుకను నదిలో ఎంత మోతాదులో తోడాలో నిర్ణయించి ఆ మేరకే ఇసుకను తోడే విధంగా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు. కొందరు స్వార్థ పరుల కోసం నిర్లక్ష్యం వహిస్తే వేలాది మంది రైతన్నలు బజారున పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కావున సంబంధిత అధికారులు సైతం ఇసుక ఇతర ప్రాంతాలకు తరలకుండా గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు అంటున్నారు.

## ఢిల్లీలో బీజేపి విజయం సాధించడం పట్ల హర్షం

**అగళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



హర్షం వ్యక్తం చేస్తున్న మండల బిజెపి కన్వీనర్

దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి అధికారాన్ని కైవసం చేసుకుంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపి సంపూర్ణ మెజార్టీ సాధించడంతో బిజెపి సీనియర్ నాయకులు వీర చిక్కప్ప, మండల బిజెపి కన్వీనర్ విక్టోరియా కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. 27 ఏళ్ల తర్వాత బిజెపి ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకుందని దేశ వ్యాప్తంగా బిజెపి పాలనపైన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, డబుల్ ఇంజిన్ సర్కార్‌కు ప్రజలు మద్దతు పలికారని తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు సైతం ఢిల్లీలో ప్రచారానికి వెళ్లారని వారికి సైతం కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

## వైభవంగా లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం



శ్రీవారి ప్రాకారోత్సవం జరుగుతున్న దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం ఏకాదశి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని స్వామివారికి ప్రీతిపాత్రమైన ఆకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతోనే సేవాలాల్ ఉత్సవాలకు రూ.50 లక్షలు నిధులు మంజూరు

**-విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ నాయకులు -మంత్రి పయ్యావులకు గిరిజనుల తరువాత కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**


బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ తోనే రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిందని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఎస్టీ సెల్ నాయకులు రమావత్ నారాయణస్వామి నాయక్, మాజీ ఎంపీటీసీ మేగవత్ కాలేనాయక్, రమావత్ వెంకటేష్ నాయక్‌తో కలిసి మాట్లాడారు. సేవాగడ్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఈనెల 14,15తేదీల్లో రెండు రోజులపాటు కొనసాగనుండగా ఇందుకు కూటమిప్రభుత్వం 50 లక్షల రూపాయలు నిధులు మంజూరుచేయడం జరిగిందన్నారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా అధికారంలోకి వచ్చిన కేవలం 8 నెలల్లోనే ఎస్టీల పట్ల చిత్తశుద్ధిని మరోమారు నిరూపించుకుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 2019 నుండి 2024 వరకు ఒక్క పైసా కూడా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను నిధులు ఇవ్వలేదని వాపోయారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన ప్రభుత్వంలో ఐదేళ్ళలో ఎస్టీలకు ఖర్చు చేయాల్సిన దాదాపు 35వేల కోట్ల రూపాయలను దారి మళ్లించారన్నారు. దానికి ప్రతిఫలంగా ఆయన్ను గిరిజనులు ఇంటిదారి పట్టించారని ఎద్దేవా చేశారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిధులు మంజూరు చేసినందుకుగాను ఎస్టీల తరపున వారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఈ సందర ్బంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాణాలు తీసిన ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్..!

**- ఉరవకొండలో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య - తన చావుకు వీరే కారణమంటూ సూసైడ్ నోట్ - కలకలం రేపుతున్న వ్యక్తి ఆత్మహత్య ఘటన**











ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న గుగ్గిళ్ల కిషోర్ కుమార్, గుగ్గిళ్ల కిషోర్ కుమార్ (ఫైల్‌ఫోటో), తాను వేసుకున్న చొక్కా, హాస్పిటల్ కార్డుపై నా చావుకు కారణం వీరే అంటూ రాసుకున్న దృశ్యాలు

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కోసం చేసిన లక్షలాది రూపాయల అప్పులు తీర్చలేక ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉరవకొండ పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణంలోని 6వ వార్డు కుమ్మరి వీధిలో నివాసముండే గుగ్గిళ్ల కిషోర్ కుమార్ (40) అనే వ్యక్తి తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన చావుకు వీరే కారణమంటూ ముగ్గురి పేర్లను పొందుపరుస్తూ సూసైడ్ నోట్లు రాయడం కలకలం రేపుతోంది. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు, సన్నిహితుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... ఆన్‌లైన్ ద్వారా నడిచే క్రికెట్ బెట్టింగ్ యాప్‌లో బెట్టింగ్ పెట్టడం కోసం మిత్రులవద్ద చేసిన అప్పుల విషయమై గుగ్గిళ్ల కిషోర్ కుమార్ గత కొంత కాలం తీవ్ర మానసిక ఒత్తిడికు గురవుతున్నట్లు సమాచారం. శనివారం మధ్యాన్నం ఆయన కుమ్మరి వీధిలోని తన ఇంట్లో ఉన్న సమయంలో నలుగురు మిత్రులు వచ్చి కాపుకాచి మాతో తీసుకున్న అప్పు ఎప్పుడు కడతావని గొడవ పడినట్లు తెలిసింది. వారితో గొడవ అనంతరం ఇంట్లోకి వెళ్లి తలుపులు మూసుకున్న అతను ఫ్యాన్ కొక్కానికి చీరతో ఉరి బిగించుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. అతను ఇంటి నుండి బయటకు రాకపోవడంతో గమనించి కుటుంబ సభ్యులు తలుపులు తీసి చూడగా అతను ఉరి వేసుకొని ఉండటంతో పోలీసులకు సమాచారం. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కాగా మృతుడు తన శరీరంపై ఉన్న చొక్కాతోపాటు హాస్పిటల్ కార్డుపై తన చావుకు హరి, సంజయ్, కేదార్‌నాథ్ కారణమని ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్‌లో అందరూ కలిసి పెట్టుబడి పెడితే ఇప్పుడు మొత్తం తననే కట్టమంటున్నారని సూసైడ్ నోట్ రాసి ఉండటంతో ఆ దిశగా పోలీసులు విచారణ చేపట్టారు. కాగా కిషోర్‌కుమార్‌తో గొడవ పడిన నలుగురిలో ముగ్గురి పేర్లను మాత్రమే సూసైడ్ నోట్‌లో రాసి ఉండటంపై స్థానికులు చర్చించుకొంటున్నారు. మృతునికి భార్య సునీత, కొడుకు లక్షయ, కుమార్తె మనన్య ఉన్నారు. ఆత్మహత్య చేసుకున్న గుగ్గిళ్ల కిషోర్ బెంగళూరులో ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఇంజన్ ఆయిల్ వ్యాపారం కూడా చేస్తాడని ఆయన భార్య కడప జిల్లాలోని చెన్నూరు సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తోందని సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హస్తిన మా హస్తగతం అంటూ కమల దళం సంబరాలు

**-మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో సంబరాలు**

**గోరంట్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



సంబరాల్లో బిజెపి నేతలు

దేశ రాజధాని ఢిల్లీలో కాషాయ జెండా ఎగురవేసి బిజెపి ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నామంటూ గోరంట్లలో మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ఫలితాల విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతాపార్టీ గోరంట్ల మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, నియోజకవర్గం బొట్టు శ్రీనివాసులు, యువ మోర్చా మండల అధ్యక్షులు కొర్రు ఆంజనేయులు ఆధ్వర్యంలో గోరంట్ల బస్టాండ్ ఆవరణలో బాణసంచా పేల్చుతూ మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షులు

మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో మండల బిజెపిశాఖ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జ్ జిఎం శేఖర్ ఆదేశాలతో ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేస్తూ భారత్ మాతాకీ జై, నరేంద్రమోడీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ సంబరాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, ముంతాజమ్మ, నాగరాజుయాదవ్, వెంకటాచలం, వడల చంద్రశేఖర్‌రెడ్డి, జెకె జగన్‌మోహన్, శంకర్, లక్ష్మారెడ్డి, కాచర్ల హరీష్, నరసింహులు, లక్ష్మీనరసు, అశోక్, వెంకటేష్, కాటేపల్లి నరేష్, ముద్దుకృష్ణ, భజంత్రీ నాగరాజు, సూరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## గేట్స్‌లో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

**గుత్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

గేట్స్‌లో హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం వారు ఈ నెల 3 నుండి 8వతేదీ వరకు "రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ నావెల్ డ్రగ్ డెలివరీ" అనే అంశంపై నిర్వహించిన జాతీయస్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం శనివారంతో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో దక్షిణ కొరియా పుసాన్ యూనివర్సిటీ పాలిమర్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఇల్లోచంగ్ ప్రధాన వక్తగా పాల్గొనడం విశేషం. అలాగే అమెరికా, చిలీ దేశాలకు సంబంధించిన యూనివర్సిటీల ప్రొఫెసర్లు ఈ కార్యక్రమంలో వక్తలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలిమర్ డ్రగ్ డెలివరీ అనే నూతన విధానం ద్వారా క్యాన్సర్, టిష్యూ ఇంజనీరింగ్, పిన్‌ంట్రాక్టిక్ క్యాన్సర్లపై సమగ్రంగా చికిత్స చేయవచ్చని పేర్కొన్నారు. గేట్స్ కళాశాల వేదికగా 5 రోజుల పాటు జరిగిన ఈ ఎఫ్డీపికి దాదాపు 300 మందికిపైగా అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, ఎండి రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, హెచ్‌అండ్‌ఎస్ విభాగాధిపతి డాక్టర్ హరిప్రియ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎర్రిస్వామి, కో ఆర్డినేటర్లు డాక్టర్ ఝాన్సీ, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు బ్రాంచి కెనాల్‌కు ఆగిన నీటి విడుదల

**-7 నెలల పాటు కాలువకు కొనసాగిన నీటి సరఫరా**

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



నీటి విడుదల ఆగిపోయిన గుంతకల్లు బ్రాంచి కెనాల్

గుంతకల్లు బ్రాంచి కెనాల్ జీబీసీకు నీటి విడుదల ఆగిపోయింది. తుంగభద్ర జలాశయం నుండి హెచ్ఎల్‌సీకు నీటి సరఫరా నిలిచిపోవడంతో జీబీసీ అధికారులు శుక్రవారం నింబగల్లు గ్రామంవద్ద కాలువ హెడ్ షెట్టర్లు దించి నీటి విడుదలను నిలిపివేశారు. గత ఏడాది తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్ వరద ఉద్ధృతికి కొట్టుకుపోగా హెచ్ఎల్‌సీ, జీబీసీలకు నీటి విడుదల కష్టతరమన్న పరిస్థితులు నెలకొనగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి క్రస్ట్ గేటును ఏర్పాటు చేయించడంతో ఆగస్టు మొదటి వారం నుండి జీబీసీకు నీటిని విడుదల చేశారు. దీంతో దాదాపు 7 నెలలపాటు కాలువలో నీరు అందుబాటులో ఉండటంతో కాలువ పొడవునా భూములు కల్గిన ఆయకట్టుదారులు మిరప, వరి, మొక్కజొన్న, జొన్న, పత్తి తదితర పంటలను సాగు చేసుకున్నారు. అయితే మిరప పంట ప్రస్తుతం సాగులో ఉండగా మరికొని ్న రోజులు కాలువకు నీటి సరఫరా జరిగి ఉంటే బాగుండేదని రైతులు చెబుతున్నారు.

## గుత్తి రైల్వే డీజిల్ షెడ్‌ను తనిఖీ చేసిన డిఆర్ఎం



గుత్తి డీజిల్ షెడ్‌ను డిఆర్ఎం తనిఖీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

గుత్తి రైల్వే డీజిల్, ఎలక్ట్రికల్ లోకో షెడ్‌ను డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా శనివారం తనిఖీ చేశారు. నూతన డిఆర్ఎంగా పదవీబాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సారిగా ఆయన డీజిల్ షెడ్‌ను తనిఖీ చేసి అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. వాబీటెక్ ఇంజన్‌కు సంబంధించి లోడ్ బాక్స్‌ను ప్రారంభించారు. అనంతరం అధికారులు, సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అలాగే రైల్వే ఆసుపత్రిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో షెడ్ సీనియర్ డిఎంఇ ప్రమోద్, ఏడిఎంఇ సుంకన్న, ఎస్ఎంఎం శ్రవణ్‌కుమార్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ మనోజ్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ప్రభుదాసు, రైల్వే ఆసుపత్రి డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ వెంకటేశ్వరరావు. కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు, డీజిల్‌షెడ్ కార్మికులు, వాబీటెక్ ఇంజన్ కంపెనీకి సంబంధించి రాజీవ్‌కాంబోజి, తదితరులు పాల్గొన్నారు. షెడ్ మెయింటెనెన్స్‌పైన స్క్రాప్ మెటీరియల్‌తో తయారు చేసిన బొమ్మలను పరిశీలించిన డిఆర్ఎం అధికారులు, కార్మికులను అభినందించారు.

## సీఐ బోయ శేఖర్‌కు ఘన సన్మానం

**-జ్ఞాపికను అందజేసిన ఇండోర్ స్టేడియం క్రీడాకారులు**



గోరంట్ల సీఐ బోయ శేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

ఉరవకొండలో పనిచేస్తూ గోరంట్లకు బదిలో అయిన సీఐ బోయ శేఖర్‌ను ఇండోర్ స్టేడియం క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోగల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ బోయ శేఖర్‌కు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీఐ బోయ శేఖర్ అందరితోనూ ఎంతో ఆత్మీయంగా ఉంటూ అందరితో కలిసిపోయే మంచి వ్యక్తిత్వంగల వ్యక్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి మల్లికార్జున, గవ్వల సోమశేఖర్, సి.మారుతి, నర్రా కేశన్న, షాషావలి, బోసు, కృష్ణ, దాసు, చార్లెస్, ఆనంద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉరవకొండలో బలిజ ఉచిత వివాహ పరిచయ వేదిక

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

జీవీఆర్ బలిజ ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమం ఆదివారం ఉదయం ఉరవకొండ పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌కు ఎదురుగా వున్న స్వాతి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తుకారామ్, నాగరాజు, నారాయణస్వామి, సూర్యనారాయణ, రామచంద్ర, లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, తిమ్మరాజు, వేణుగోపాల్, సురేష్, చిరంజీవి తెలిపారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచితి వివాహ వేదిక వ్యవస్థాపకులు జి.వెంకటరమణ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరిచయ వేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి హాజరయ్యేవారు యువతీ యువకుల ఫోటోలు, బయోడేటాలతో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

**అగళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చెక్‌పోస్టులో పి బ్యాడిగెర వద్ద వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు ఇన్సురెన్స్ తప్పనిసరిగా చేయించాలని, హెల్మెట్ ధరించాలని, ఇన్సురెన్స్ ఉంటనే మీ కుటుంబానికి రక్ష అని ఎస్ఐ వీరేష్ తెలిపారు. వీరి వెంట ఏఎస్ఐ బషీర్, సిబ్బంది ఉన్నారు. తాగి డ్రైవింగ్ చేయరాదని, అతివేగం ప్రమాదానికి హేతువు అన్నారు.

